నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం | 05 డిసెంబర్ 2023 | www.navatelangana.com



కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, జావేద్



8లో...

ఈవీఎంలకు పటిష్ట భద్రత


- రాజకీయ నాయకుల సమక్షంలో తరలింపు
- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



4లో...

సార్వత్రికంలో కనబడని

స్థాన బలిమి



సొంత గ్రామాల్లోనూ సత్తా చాటలేని స్వతంత్రులు

ఎన్నిక ఏదైన గెలిచే అభ్యర్థి కోసం పార్టీలు, గెలిపించే పార్టీ కోసం అభ్యర్థులు ఆసక్తి చూపడం సర్వసాధారణం. ఫలానా అభ్యర్థిని ఫలానా చోట నిలబెడితే స్థాన బలిమితో గెలవవచ్చునని ఓ పార్టీ.. ఏ సామాజిక వర్గానికి బలముందో ఆ కులానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టడం రాజకీయ ప్రతివ్యూహాల్లో భాగమే. కాని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సొంత గ్రామంలో ఓట్లు వేయించుకోలేని వారు, స్వతంత్రంగా నిలబడినా సత్తా చాటలేక పోవడం రుజువైపోయింది. దీంతో రాజకీయ గాలి, ధన ప్రభావం తప్ప సామాజిక వర్గాలు, స్థాన బలిమి పనిచేయదు అనేది ప్రస్తుత ఫలితాలను బట్టి తెలుస్తోంది.

నవతెలంగాణ - అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బరిలో 14 మంది నిలిచారు. ఇందులో కనీసం ముగ్గురు మధ్యనే పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. ఫలితాలను బట్టి చూస్తే ఇద్దరి మధ్యే నువ్వా నేనా అనే పోటీ నెలకొంది. ప్రతీ రౌండ్ లోనూ, ప్రతీ పోలింగ్ కేంద్రంలోనూ కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మధ్యనే హెూరా హెూరీ ఓట్ల పోరు సాగింది.

చివరికి జారే ఆదినారాయణ 74,993 ఓట్లు సాధించి విజేతగా నిలిచారు. ఎమ్మెల్యేగా రెండో సారి బరిలోకి దిగిన మెచ్చా నాగేశ్వరరావు 46,088 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార ప్రతి పక్షాలు ప్రచారం, ప్రసారం, ఆర్థికం దుర్వినియోగం చేసారని సామాన్యుడు సైతం చర్చించుకుంటున్నారు. స్వతంత్రులు ఒకరిద్దరు సైతం ఈ సారి ప్రధాన అభ్యర్థులతో పోటీ పడి వ్యయం చేసినప్పటికి వారి వారి స్వగ్రామంలో

మిగతా 3లో...

మూడు రోజులు

భారీ వర్షాలు

నవతెలంగాణ-కొత్తగూడెం

బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన మీచౌంగ్ తుపాన్ వాయువ్య దిశగా కదిలింది. ఈ తుపాను ప్రభావంతో రాగల మూడు రోజులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉరుములు, మెరుపుతో కూడిన భారీ వర్షాతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం వుంటుందని, కావున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మీనారాయణమ్మ జిల్లా వ్యవసాయ వాతావరణ విభాగం పర్యవేక్షకులు ఎం.సుమన్ తెలిపారు. రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు వరికోత విషయంలో వ్యవసాయ వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వీలైనంత వరకు వరి కోతలు తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం మంచిదని చెప్పారు. వరికోత అయిన వరి ధాన్యపు రాసులు తడవకుండా టార్పాలిన్ పట్టాలతో గానీ, యూరియా బస్తాల పట్టాలతో గాని కప్పి భద్రపరుచుకోవాలని, ఆరు తడి పంటలకు నీటి తడులు ఇవ్వడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని, వర్షసూచన ఉన్నందున పురుగు మందుల పిచికారి, రసాయనిక ఎరువులు వేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు మెరుపులు వచ్చే సమయంలో మొబైల్ టవర్ల కింద ఉండడం, మొబైల్ ఫోన్లు వాడటం, టీవీలు చూడడం, విద్యుత్ మోటార్లు ఆన్ చేయడం వంటివి చేయకూడదని, పశువులను వీలైనంత వరకు షెడ్ కింద ఉంచాలని సూచించారు.

నిరాశతో కృంగి పోము..

ఓట్లు వేయలేదని ప్రజలను తుప్పు పట్టం

- మద్యం, డబ్బు లేకుండా నిజాయితీగా ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు



4లో...

ప్రజలకు ధన్యవాదాలు

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

నన్ను కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిపించి, మీకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. సోమవారం ప్రకటన విడుదల చేశారు...నాపై నమ్మకంతో కొత్తగూడెం అభ్యర్థిగా ప్రకటించినందుకు సీపీఐ పార్టీకి, పొత్తులో భాగంగా నాకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే నాకు మద్దతు తెలిపిన టీజేఏసీ అధినేత కోదండరాం, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్. షర్మిల, ప్రజాపంథా పార్టీ, తెలుగు దేశం పార్టీ, సీపీఎం పార్టీ అధిష్టానాలకు ధన్యవాదాలు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి మరెంతో మంది నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని నా గెలుపు కోసం కృషి చేశారు. మీ సహకారాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. నెల రోజుల పాటు నా గెలుపు కోసం క్షేత్రస్థాయిలో, సోషల్ మీడియాలో అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు పాదాభివందనాలు. నా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే నా లక్ష్యం. కొత్తగూడెం అభివృద్ధి కోసం, నన్ను నమ్మిన ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తానని మాటిస్తున్నానని స్పష్టం చేశారు.



పలువురు శుభాకాంక్షలు...

కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా నియోజక వర్గంలోని పలువురు డాక్టర్లు, ప్రముఖులు, వ్యాపారులు, కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కుల, సంఘాల నాయకులు కూనంనేనిని స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయనను కలుసుకుని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మిఠాయి తినిపించి అభినందించారు.

నవతెలంగాణ
ఖమ్మం
మంగళవారం | డిసెంబర్ 05 2023 | www.navatelangana.com

మిచౌంగ్ తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం



మిచౌంగ్ తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికి పలు జిల్లాల్లో భారీ వానలు పడుతుండగా, మరికొన్నిచోట్ల వాతావరణం చల్లబడిన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. రాగల రెండురోజుల పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. మంగళవారం అన్ని విద్యా సంస్థలకు సెలవు ఇస్తున్నట్లు, హాస్టళ్లలో ఉండే విద్యార్థులు హాస్టల్ వదిలి వెళ్లకూడదని, హాస్టళ్లలోనే ఉండాలని సూచించారు. ప్రజలు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

కల్లూరు : తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని మండలంలో నిర్వహిస్తున్న వ్యవసాయం పనులను తాత్కాలికంగా వాయిదా వేయాలని వ్యవసాయ అధికారి ఎం.రూప రైతులను కోరారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్నాయని, తుఫాను కారణంగా సోమవారం నుండి చిరుజల్లులు ప్రారంభమయ్యాయి మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిందని తెలిపారు. ఇప్పటికే కోసిన ధాన్యం తడవకుండా భద్రపరచుకోవాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో కోతలు ఆపేయాలని కోరారు. విద్యుత్తు మోటార్లను ఆపడం గాని, తడిచేతులతో పట్టుకోరాదని చెప్పారు. అమ్మోస్తరుగా ఉరుములు మెరుపులతో వర్షాలు పడతాయన్నారు. వర్షాలు కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్ని రైతులు ముందస్తుగా చేపట్టాలని కోరారు.

ఆలయానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాదయాత్ర

ప్రత్యేక పూజలు, మల్లు నందిని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం



రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో మధిర నియోజవర్గ శాసన సభకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్క అత్యధిక మెజార్టీతో విజయం సాధించగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎర్రుపాలెం నుండి జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి పాదయాత్రగా నడిచి వెళ్లారు. శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేకు కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, అనుమోలు వెంకటకృష్ణారావు, బండారు నరసింహారావు, మల్లెల లక్ష్మణరావు, షేక్ ఇస్మాయిల్, కడియం శ్రీనివాసరావు, వేజెండ్ల సాయి, సూరం శెట్టి భాస్కరరావు, కంచర్ల వెంకట నరసయ్య పుల్లారావు, రాజేష్, ఏడుకొండలు, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

7న పమ్మిలో దేవాలయాలు ప్రారంభం

నాభిశిల పున ప్రతిష్ట

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో పమ్మి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల ప్రారంభంతోపాటు, నాభిశిల (బొడ్రాయి) పునప్రతిష్ట ఈనెల 7న గురువారం ప్రారంభించినట్లు దేవాలయాల కమిటీ సోమవారం తెలిపింది. గ్రామంలో దేవాలయాల ప్రారంభోత్సవ మహోత్సవాల వేడుక సందర్భంగా పూజారి బొర్రా వాసుదేవరావు ఆధ్వర్యంలో నేటి నుండి గురువారం వరకు ఓంగుండం, అంకురార్పణ, యాగ, యజ్ఞలు, ఊరేగింపు కార్యక్రమాలు జరగనున్నాయి. గ్రామంలో ప్రతి ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. దీంతో గ్రామంలో బంధువులు, కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులు స్నేహితులతో సందడిగా కనువిందు చేయనుంది. గ్రామంలో 7న జరిగే దేవాలయాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

ఒక కంట కన్నీరు..! మరొక కంట పన్నీరు..!

• సత్తుపల్లి ప్రజానీకం పరిస్థితి

నవతెలంగాణ-సత్తుపల్లి రూరల్

ప్రస్తుతం సత్తుపల్లి నియోజకవర్గం ప్రజానీకం పరిస్థితి, ఒక కంట కన్నీరు, మరొక కంట పన్నీరులా ఉందని, కొందరి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మనిషిగా మిగిలి పోయే ప్రజానాయకులు కొందరే ఉంటారని, అటువంటి వారిలో సండ్ర ఒకరు అంటూ, అటువంటి ప్రజానేతను, ప్రజలు దూరం చేసుకోవడం అన్నది ఒక వింత బాధాకరంతో ఒక కంట కన్నీరు తోను, అలాగే ఎన్నో ఏండ్లుగా నిరీక్షణ తరువాత తాము అభిమానించే డాక్టర్ మట్టా కుటుంబానికి, దక్కిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి, ఎంతో సంతోషంతో మరొక కంట పన్నీరు కారుస్తున్న తీరు రాజకీయ చరిత్రలో ఒక్క సత్తుపల్లి నియోజకవర్గం ప్రజానీకంలో కనిపిస్తున్నట్లుగా కొందరు అభిప్రాయం. ఈ ఘనత సండ్రదే అని చెప్పక తప్పుకోక తప్పదన్నారు.

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుమారుగా పాతిక సంవత్సరాలకు పైగా ప్రజలకు తనదైన పద్ధతిలో, తనకు మించిన సేవలు చేస్తూ ప్రజల మనిషిగా ఎనలేని పేరు తెచుకొన్నారు. రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదిగినప్పటికీ, అంతగా ఒదిగి ఉండాలనే తనకు తానుగా ఒక గీటు రాయిని గీసుకున్న ప్రజానాయుకులు. తన మోమున ఎప్పటికి చరగని చిరునవ్వుతో, తన అనుచరగణాన్ని, నియోజకవర్గంలో ప్రతి ఒక్కర్ని పలుకరించే గొప్ప నాయకుడు సండ్ర. ప్రజలు తనపై నమ్మకంతో అధికారం కట్టబెట్టిన ప్రజలకు సేవ చేసి ఋణం తీర్చుకోవాలనే, నేపథ్యంలో రాజకీయ పార్టీ జెండాలు మార్చి ఉండవచ్చు ఏమో కానీ, నమ్మిన ప్రజలపట్ల, రాజకీయ పార్టీల పట్ల, ఎన్నడు బాధ్యతారాహిత్యంగా, ఎన్నడు మాటిచ్చి, మడం తిప్పిన సందర్భాలు గానీ, కొంతమంది రాజకీయ నాయుకులు వలే నమ్మించి మోసం చేయడం లాంటివి చిన్న మరక కూడా ఆయన రాజకీయ చరిత్రలలో ఎక్కడా మచ్చుకూడా కనిపించిన సందర్భాలు లేవనే చెప్పుకోవాలి.

ఎప్పుడు నియోజకవర్గ ప్రజల అవసరం అభివృద్ధి, అభివృద్ధి అంటూ రాత్రి పగలు తపించే నిజమైన సేవకుడు ఆయన. అంతే తప్ప, నేనేదో పెద్ద రాజకీయ ప్రజాప్రతినిధిని, నాలుగు దపాలుగా ఎమ్మెల్యేననే గర్వానికి పోలేదు సరి కదా,





మరింతగా ప్రతి ఒక్కరి తల లోనాలుకలా వుంటూ,' అన్నా అంటే నేనున్నా ' నంటూ రాజకీయ ప్రారంభం రోజులు నుంచి నేటివరకు ప్రజల గుండెల్లో నిలిసిపోయిన నిజమైన ప్రజాప్రతినిధిగానే, ప్రజల మనిషిగా మిగిలిపోయారు. అయితే రాజకీయాలన్నాక అటుపోట్లు, గెలుపోటములు సహజం అన్నది ఆయనకు తెలియంది కాదు.

నిజంగా ప్రజలకు సేవచేయాలనే ప్రజాప్రతినిధులు ఎవ్వరైనా ఇలాంటి ప్రజా సేవకుడిని ఆదర్శంగా తీసుకోని, అంతకు మించి ప్రజలకు సేవ చేసిన వారు నిజమైన ప్రజల మనిషి గా మిలిపోగలుగుతారు. అయితే అది అందరికి సాధ్యం కాకపోవచ్చు.

సండ్ర రాజకీయ ఓనమాలు దిద్దుకుంది ఎర్రజెండా సీపీఐ(ఎం) పార్టీ నీడలో కావడం ఒక ప్రధాన కారణం కూడా కావచ్చునేమో. కాకపోతే ఈ ఓటమి ఆయనను చాలా తీవ్రంగా బాధించి, తన సుదీర్ఘమైన రాజకీయ చరిత్రలో ఊహించని, మరువలేని అవాంఛనీయ ఘట్టంగాను, ఒక చేదు అనుభవంగాను, ఆయనకు మిగిలి పోతుందని ఒప్పుకోక తప్పదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సుమారు పది సంవత్సరాలు తరువాత ప్రజలకు, కేసీఆర్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, కేసీఆర్ ఒంటెద్దు పోకడకి, తన అతి విశ్వాసానికి, లెక్కలేని తనానికి కళ్లెం వేసి, దూకుడు, తగ్గించడానికన్నట్లు తెలంగాణ ప్రజానీకంలో అధిక శాతంలో ఒక్కసారిగా వచ్చిన మార్పే కాంగ్రెస్ పట్ల మక్కువకు అసలు కారణం, అన్నది అందరం ఒప్పుకోని తీరాల్సిందే. అందులో భాగంగానే, నూటికి నూరుశాతం ప్రజలకు ప్రభుత్వానికి మంచి వారధిలా వున్న, ప్రజానాయకుడను సత్తుపల్లి నియోజకవర్గం ప్రజానీకం కోల్పోవడం జరిగిందన్నది, ఒక చేదు నిజంగా భావించక తప్పదు.

సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికలు బరిలో మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మట్టా రాగమయి దయానంద్. అంతకు మించి ప్రజల మనిషిగా నిలసి పోయేలా తమ సేవలతో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. వారి కుటుంబానికి ఎన్నో ఏండ్లు నిరీక్షణ తరువాత ఎమ్మెల్యేగా రాగమయి ఘన విజయంతో కన్నీటి పర్యంతంతో తడిసి ఉక్కిరి బిక్కిరి అయిన తీరుకనిపిస్తుంది. ఎన్నాళ్ళు గానో ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికిని డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్‌కు కలిసిరాని, వరించని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పదవి అనుకోకుండాను, అనూహ్యంగాను, తమ కుటుంబం పట్ల మక్కువతో ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింప్పాలి, కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టాలి, అనే ఒకేఒక్క ఆలోచనతో, ప్రజలలో ఒక్కసారిగా వచ్చిన మార్పు ఇది. తొలిసారిగా సత్తుపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ శాసన సభ్యులుగా మొట్టమొదటి మహిళా అభ్యర్థిగా మట్టా కుటుంబంలోని రాగమయికి, ఘన విజయం సాధించి పెట్టి గౌరవించిన ఇక్కడ ప్రజానీకానికి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. అంతే రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసి నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రజల మనిషిగా మిగిలి పోవాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఈ నియోజకవర్గానికి ప్రజాప్రతినిధులుగా వచ్చిన పెద్దలను ఆదర్శంగా, తీసుకొన్న సండ్ర తనదైన ప్రత్యేక సేవా థృక్పధంతో, ప్రజలు మనిషిగా మిగిలి పోయినట్లుగానే, ఎమ్మెల్యే రాగమయి అదే బాటలో నడిసి తమకంటే ముందున్న పెద్దలను ఆదర్శంగా తీసుకోని, తనదైన ప్రత్యేక సేవ దృక్పధంతో, ప్రజలు మనిషిగా మిగిలి పోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్బీఐటీలో ఐడియా జనరేషన్ పద్ధతులపై మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని ఎస్బీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బోధనలో ఐడియా జనరేషన్ వినూత్న పద్ధతులపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం నుండి ప్రారంభమైందని కళాశాల చైర్మెన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రెండు రోజుల పాటు జరుగనున్నదని, ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు వివిధ అంశాల మీద ఉన్న వినూత్న' ఆలోచనలు, రాబోవు క్రొత్త సమస్యలకు క్రొత్త పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడుతుందని, కనిపించని ఆలోచనలు మరింత స్పష్టమైన చర్యగా మార్చడం ఆలోచన ఉత్పత్తి లక్ష్యం అని అన్నారు. వీలైనన్ని ఎక్కువ ఆలోచనలు రావడానికి కూడా ఇది దోహద పడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్కుమార్ మాట్లాడుతూ ఐడియా జనరేషన్ అనేది క్రొత్త పరిష్కారాలను, విభిన్న సమస్యలను పరిష్కరించడానికి విధానాలను కనుగొనడంలో సహాయపడుతుందని అన్నారు. ఐడియా జనరేషన్ ట్రైనర్ గౌస్ పాషా ఉపాధ్యాయులకు వివిధ ఐడియా జనరేషన్ పద్ధతులు అనగా బ్రెయిన్ స్టామింగ్, స్క్వేర్ టెక్నిక్, రోల్ ప్లేయింగ్, తర్వాత చర్చలను సేవ్ చేయడం, స్టోరిబోర్డింగ్. ప్రశ్నించే అంచనాలు, థియరీని నిర్మించడం వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం ట్రైనర్ ఉపాధ్యాయులచే వివిధ ట్రైనింగ్ పద్ధతులను, వాటి విధి విధానాలపై ప్రత్యక్షంగా అవగాహాన కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎవివి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె.రవీంద్రబాబు, డాక్టర్ యన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఓడిన గెలిచినా ప్రజల మధ్యనే ఉంటాను

కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు

నవతెలంగాణ-జూలూరుపాడు

"ఓడిన గెలిచినా ప్రజల మధ్యనే ఉంటాను, ప్రజలతోనే తిరుగుతాను, ఎవరు అధైర్య పడొద్దు, అండగా ఉంటానని" బీఆర్ఎస్ శ్రేణులతో వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు. మంగళవారం జూలూరుపాడులో బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మదన్ లాల్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించి అక్కున చేర్చుకొని అదైర్యపడవదు, ధైర్యంగా ఉండాలని ప్రజా సమస్యలపై పోరాడాలని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు, ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాను నాకు తెలియచేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యల్లంకీ సత్యనారాయణ, మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చావా వేంకట్ రామారావు, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు, నాయకులు నల్లపాటీ రామారావు, గుమ్మడి దాల శ్రీనివాస్ రావు, శిరంశెట్టి అన్వేష్, చాపలమడుగు రామ్మూర్తి , మెదుగు రామకృష్ణ, నిమ్మటూరి కనకయ్య, తాళ్ళురి పుల్లయ్య, రామారావు, రెడ్డిబోయినా రాము, భూక్యా చంద్రబాబు, శివా, రవి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రికంలో కనపడని స్థాన బలిమి

మొదటిపేజీ తరువాయి

సైతం స్వంత వారి మద్దతు కూడా గట్ట లేక పోవడం విచారకరం. ఈ ఫలితాలను బట్టి స్థాన బలిమి కాని, వర్గ పొందిక గాని, ఓట్ల రూపేణ రాజకీయ పార్టీలకు లబ్ది చేకూర్చలేదని అర్థమవుతుంది. ఎంత ప్రజా సేవలో నిమగ్నం ఐనప్పటికీ ఎన్నికల సమయంలో ఉన్న రాజకీయ వాతావరణం ప్రలోభాల పరవాలే ఓట్లు రాలుస్తాయనడానికి ఓ నిదర్శనంగా తెలుస్తోంది.

ప్రస్తుతం పోటీ పడ్డ 14 మంది అభ్యర్ధులకు వారి గ్రామాల్లో ఎన్నెన్ని ఓట్లు వచ్చాయో చూస్తే ధన వినిమయ రాజకీయంలో రక్త సంబంధీకులు సైతం ఓట్లు వేయరు అనే సత్యం రుజువు అవుతుంది.

సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టల తన ఓటు హక్కు ఉన్న అశ్వారావుపేట పోలింగ్ కేంద్రం నెంబర్ 161లో మొత్తం ఓట్లు 895 ఉండగా 644 పోల్ అయినవి. ఈ పోలింగ్ కేంద్రంలో అర్జున్ రావు పిట్టలకు 12 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆదినారాయణ జారే 375,మెచ్చా నాగేశ్వరరావు 198 ఓట్లు వచ్చాయి. మిగతా అభ్యర్థులకు రెండు అంకెలు మించని ఓట్లు మాత్రమే వచ్చాయి. అర్జున్ రావు పిట్టల స్వంత మండలం దమ్మపేటలోని స్వగ్రామం ముకుందా పురం లోని పోలింగ్ కేంద్రం 87 లో మొత్తం ఓట్లు 1070 కాగా 1020 ఓట్లు పోల్ అయినవి. ఇందులో అర్జున్ రావు పిట్టల 19,ఆదినారాయణ జారే కు 654,మెచ్చా నాగేశ్వరరావు కు 302 ఓట్లు వచ్చాయి. మిగతా అభ్యర్ధులకు ఒకటి అరా ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆదినారాయణ జారే స్వంత మండలం దమ్మపేట లోని స్వగ్రామం గండుగుల పల్లిలో మొత్తం ఓట్లు 957 కాగా పోలైన ఓట్లు 849. ఇందులో జారేకు 614, మెచ్చాకు 187 వచ్చినవి. మిగతా వారి ఓట్లు అంతంత మాత్రమే. జాతీయ పార్టీ అభ్యర్థిగా బీఎస్పీ నుండి మడకం ప్రసాద్ స్వంత గ్రామం నందిపాడులో 1169 ఓట్లు ఉండగా పోలైన ఓట్లు 1069. ఈయనకు 34 ఓట్లు రాగా, ఆదినారాయణ కు 407, మెచ్చా కు 280, అర్జున్ రావు కు 223 ఓట్లు పడ్డాయి.

మెచ్చా నాగేశ్వరరావు స్వగ్రామం దమ్మపేట మండలం, తాటి సుబ్బన్న గూడెం మొత్తం ఓట్లు 440 ఉండగా 393 ఓట్లు పోల్ అయ్యాయి. మెచ్చాకు 230 ఓట్లు రాగా, జారేకు 138 ఓట్లు వచ్చాయి.

గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థిగా ఊకే రవి స్వగ్రామం చౌటు గూడెంలో మొత్తం ఓట్లు 728 కాగా 689 పోలయ్యాయి. ఇందులో ఊకే రవికి 70 ఓట్లు మాత్రమే వచ్చాయి. జారేకు 301, మెచ్చాకు 211 వచ్చాయి.

గోండ్వానా గణతంత్ర పార్టీ అభ్యర్థి గా నాలుగో సారి పోటీ చేసిన కన్నె బోయిన వెంకట నర్సయ్య స్వగ్రామం ములకలపల్లి 763 ఓట్లు పోలుకాగా స్వంత ఊరిలో ఈయనకు వచ్చిన ఓట్లు 8 మాత్రమే. జారేకు 483, మెచ్చాకు 204 ఓట్లు వచ్చాయి.

ఎలైన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి వద్దం వెంకట రమణ స్వగ్రామం యర్ర గుంట (అన్నపురెడ్డి పల్లి) మొత్తం ఓట్లు 1061 ఉండగా పోలైన ఓట్లు 855. ఈమెకు వచ్చిన ఓట్లు 15 మాత్రమే. జారేకు 463, మెచ్చాకు 291 ఓట్లు వచ్చాయి. భారతీయ చైతన్య యువజన పార్టీ అభ్యర్థి, చిట్టి తల్లి సేవా సమితి పేరుతో ఉచిత అంబులెన్స్ సర్వీస్ యజమాని, నారం వారిగూడెం సర్పంచ్ మను గొండవెంకట ముత్యం స్వగ్రామం నారంవారిగూడెం మొత్తం ఓట్లు 1097. పోలైన ఓట్లు 1013. ఈయనకు వచ్చిన ఓట్లు 175 మాత్రమే. జారేకు 516, మెచ్చాకు 245 ఓట్లు వచ్చాయి. జన సేన అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి స్వగ్రామం పట్వారిగూడెంలో ఆమెకు 15 ఓట్లు, జారేకు 422, మెచ్చాకు 297 ఓట్లు వచ్చాయి. మూడో సారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఆంగోత్ (క్రిష్ణ స్వగ్రామం నాగుపల్లి(దమ్మపేట) కాగా ఈయనకు 3, జారేకు 676, మెచ్చాకు 252 ఓట్లు వచ్చాయి.

స్వతంత్ర అభ్యర్థి ఊకే ముక్తేశ్వర రావు స్వగ్రామం తొట్టి పెంపు(అన్నపురెడ్డి పల్లి),

ఆయనకు 8, జారేకు 298, మెచ్చాకు 197 ఓట్లు వచ్చాయి.

ప్రజా పంథా అభ్యర్థి కిషోర్ కల్లూరి స్వగ్రామం ముత్యాలమ్మ పాడులో ఈయనకు 84, జారేకు 298, మెచ్చాకు 263 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి కుంజా నాగమణి స్వగ్రామం నాగు పల్లి(దమ్మపేట)లో ఈమెకు వచ్చిన ఓట్లు మూడు అంటే మూడే ఆశ్చర్యమే మరి. జారేకు 778, మెచ్చాకు 169 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి తంబళ్ళ రవి, స్వగ్రామం ఏన్కూరు. దమ్మపేట మండలం, పోలింగ్ కేంద్రం నెంబర్ 113లో ఈయన ఓటు హక్కు కలిగి ఉన్నాడు. ఈ కేంద్రంలో ఈయనకు ఆరు ఓట్లు అంటే ఆరే వచ్చాయి. ఈయన ప్రముఖ ఆర్.ఎం.పి వైద్యులు కూడా. ఈ కేంద్రంలో మొత్తం ఓట్లు 890 ఉండగా, పోలైన ఓట్లు 728. జారేకు 458 రాగా, మెచ్చాకు 222 ఓట్లు వచ్చాయి.

సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-కొత్తగూడెం

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఆర్సిఒఎ క్లబ్‌లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్, మెంటల్లీ హ్యాండీక్యాప్డ్ స్కూల్ నుండి వచ్చిన 40 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలెమ్ రాజు మాట్లాడారు. దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాల్వంచలో దివ్యాంగుల కొరకు శాంతి వెల్ఫేర్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణ రెడ్డి, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ క్రిసొలైట్, ఉపాధ్యాయులు, దివ్యాంగులు, సేవా, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీ అనిత, సేవా సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధాంతాలకు కట్టుబడిన నేత దేవ్లా నాయక్

సంస్మరణ సభలో నేతలు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం ఉసిరికాయపల్లికి చెందిన అమరజీవి సీపీఎం నాయకులు బానోత్ దేవ్లానాయక్ నిఖార్సైన నాయకులని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. సోమవారం దేవ్లానాయక్ సంస్మరణ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లిలో నిర్వహించారు. దేవ్లా చిత్రపటానికి నివాళ్లు అర్పించి మాట్లాడుతూ దేవ్లానాయక్ నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా తమ కుటుంబాన్ని కట్టుబడి ఉండేలా తీర్చిదిద్దిన ఆదర్శనేత అని కొనియాడారు. దేవ్లా నాయక్ కుమారుడైన ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ తండ్రి బాటలు పయనిస్తున్నారన్నారు. కమ్యూనిస్టులకు ప్రజాపోరాటాలే ఆయుధమని గెలుపు ఓటములు తాత్కాలికమన్నారు. ప్రజలను చైతన్యం చేయటంద్వారానే సమాజమార్పు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాధారం సర్పంచ్ అజ్మీర నరేష్, ఎంపీటీసీ మూడు జ్యోతిమోహన్, నాయకులు భూక్యా గోపి, మూడు దస్రు, దాసరి సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కు ఓట్లేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెల్పిన నేతలు

నవతెలంగాణ-కారేపల్లి

వైరా అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ కు అఖండ విజయం సాధించి పెట్టిన ఓటర్లకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పడగాల మంజుల లు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య తిరిగే మనిషి మాలోత్ రాందాస్‌నాయక్‌కు 33 వేల పైగా మెజార్టీ గెలిపించి నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించి ప్రచారానికి తక్కువ సమయం ఉన్నప్పటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రచారం చేయటంతో ప్రభుత్వ వైఫల్యాలను వివరించటం కాంగ్రెస్ నాయకులు సఫలమైనారన్నారు. కష్టపడ్డ నేతలకు, కార్యకర్తలకు అభినందలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు

టీడీపీ, సీపీఐ, టీజేఎస్ పార్టీల నాయకుల కష్టం మరువలేనిది

నవతెలంగాణ-అశ్వాపురం

గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించిన మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, సీనియర్ నాయకులు గాద కేశవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజక వర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని అత్యధిక మెజారిటీతో గెలిపించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు,ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇంతటి ఘన విజయం సాధించడంలో ముఖ్య పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి శ్రమించి కృషి చేసిన టీడీపీ, సీపీఐ, టీజేఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరు, పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో బట్టా సత్యనారాయణ, కోఆప్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎస్కే ఖదీర్, తూము రాఘవులు, వలబోజు మురళి, శ్రీనివాస్ నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నందిని పుట్టినరోజు

నవతెలంగాణ-మధిర

మధిర శాసనసభ్యులు, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో మల్లు భట్టి విక్రమార్కను గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, సూరంశెట్టి నాగభూషణం, దారా బాలరాజ్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, చావ వేణు, పాటిబండ్ల సత్యబాబు, సర్పంచ్ సైదులు పురం చిట్టిబాబు, కర్లపూడి వాసు, చెరుకూరి నాగార్జున, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీ, టీవీ రెడ్డి, చావల రామరాజు, అద్దంకి రవికుమార్, నవీన్ రెడ్డి, మొండితోక సుధాకర్, మహిళా నాయకురాలు ఎంపిపి లలిత, బాహాటం. వనజ రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

మల్లు నందినికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగా హనుమంతరావు -మధులత

సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు, మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఆర్మే ఫౌండేషన్ అనాథాశ్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు – మధులత దంపతులు కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మల్లు నందిని చేతుల మీద ప్రారంభించారు.



సత్తుపల్లి ఓసీల్లో ఏఐటీయూసీ సంబురాలు

నవతెలంగాణ-సత్తుపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపొందడంపై సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓసీల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘ కార్మికులు సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచారు. కూనంనేని గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సత్తుపల్లి శాఖ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షుడు దారా భీమయ్య, నాయకులు భరణి, సూర్యప్రకాశ్, నరసింహారావు, ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, కిశోర్, మల్లికార్జున, మోతీలాల్, అశోక్, మొగిలి రామ్మోహనరావు, వీరభద్రం, కృష్ణ, శ్రీను, రవి, అజ్మత్, రాజేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

బానోత్ భీమ్లా మరణం బాధాకరం

నవతెలంగాణ-జూలూరుపాడు

సీపీఐ గుండె పుడి సీనియర్ నాయకులు బానోత్ భీమ్లా (60) సోమవారం మృతి చెందారు. వారి భౌతికదేహానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, హలవత్ భద్రు, వలమల్ల సామేలు, బోగిని వెంకటేశ్వర్లు తూము కోటయ్య తదితరులు వున్నారు.



మిన్నంటిన కాంగ్రెస్ సంబరం

నవతెలంగాణ-ఖమ్మం టౌన్

ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు మంచి జోష్ మీద ఉన్నారు. నగరంలో పలుచోట్ల విజయోత్సవాలు జరుపుకున్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ 36వ డివిజన్లో భారీ మెజార్టీ సాధించటంతో కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించింది. కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచుకోటని మరోసారి రుజువైందని ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఖమ్మం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. విజయోత్సవానికి నాయకత్వం వహించిన ఆయన కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ అప్రజాస్వామిక విధానాలకు నిరసనగా ప్రజలు ఇచ్చిన చైతన్యవంతమైన తీర్పిదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేరుస్తుందని అన్నారు. ప్రజలంతా సమస్యలతో బాధపడుతున్నారని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తాయని తిలక్ భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్య నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లకుంట్ల గోపాల్, తల్లాడ రమేష్, గెల్ల కృష్ణవేణి, మాడిశెట్టి మదన్, తూములూరి, పెనుగొండ శీను, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఉదయ్, మహేష్, మురళి, వంశి, బాలాజీ, శివ, మౌనిక, అఖిల్, మహేష్ రెడ్డి, సరిత, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

తొలి విజయంతో కాంగ్రెస్‌లో విజయ దరహాసం



నవతెలంగాణ-వైరా

వైరా నియోజక వర్గం ఏర్పడిన 15 సంవత్సరాలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీకి విజయం లభించక పార్టీ, నాయకులు తీవ్ర నైరాశ్యంతో ఉన్న సమయంలో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఓటర్లు ఇచ్చిన అద్భుతమైన తీర్పుతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం, విజయదరహాసం తొణికిసలాడుతోంది. నియోజక వర్గం ఏర్పడిన 2009 నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ తెలుగుదేశం, సీపీఐ(ఎం), సీపీఐ కూటమి అభ్యర్థి డాక్టర్ బానోత్ చంద్రావతి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఒక కూటమిగా, సిపిఐ అభ్యర్థిగా డాక్టర్ మూడు నారాయణ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బానోత్ బాలాజీ, సీపీఐ(ఎం) బలపర్చిన వైఎస్ఆర్ సిపి అభ్యర్థి బానోత్ మదన్ లాల్ పోటీ చేయగా మదన్ లాల్ విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బానోత్ మదన్‌లాల్, మిత్రపక్షాల అభ్యర్థిగా సిపిఐ అభ్యర్థి బానొత్ విజయా బాయి, స్వతంత్ర అభ్యర్థిగా లావుడియ రాములు నాయక్, సీపీఐ(ఎం) అభ్యర్థిగా బూక్యా వీరభద్రం తలపడగా స్వతంత్ర అభ్యర్థి లావుడీయా రాములు నాయక్ అనూహ్య విజయం సాధించారు. సుమారు 15 ఏళ్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిది లేడన్న బాధ ఆ పార్టీ శ్రేణులను నైరాశ్యంలోకి నెట్టింది. గత నెల 30 న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎన్నో రాజకీయ అంశాలు కలిసి వచ్చినవి. ఎలాగైనా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయాలన్న పట్టుదల ఏర్పడింది. అందుకే రాజకీయ పొత్తులో భాగంగా ఒక దశలో వైరా సీటును సీపీఐ(ఎం)కు



కేటాయిస్తున్నట్లు వార్తలు రాగా కాంగ్రెస్ కార్యకర్తలు కోపం వూగిపోయారు. సోషల్ మీడియాలో చెలరేగి పోయారు. ఎట్టకేలకు సీపీఐ(ఎం)తో పొత్తు విఫలం కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రామచంద్ర నాయక్ పోటీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బానోత్ మదన్ లాల్ ప్రత్యర్థిగా నిలిచారు. ప్రభుత్వ వ్యతిరేకత, నియోజక వర్గంలో కొంత మేరకు అభ్యర్థి పై వ్యతిరేకతతో బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీకి చంద్ర బాబునాయుడు అరెస్ట్ తర్వాత జరిగిన పరిణామాలలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కామెంట్స్ టిడిపిని, ముఖ్యంగా ఐటి నిపుణులను రెచ్చగొట్టినట్లయింది. తెలుగు దేశం, కోదండ రామ్, వైఎస్ షర్మిల ఎన్నికల బరిలో నిలవకుండా కాంగ్రెస్ విజయానికి కృషి చేయటం, అపార రాజకీయ అనుభవం, అర్థ, అంగ బలం కలిగిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి ఇక్కడి ప్రత్యర్థులనే కాక, నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌నే సవాలు విసిరిఎన్నికల బరిలో ఉండటంతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకొత్త జవ సత్వాలు వచ్చినవి. కాంగ్రెస్ గెలుస్తుందన్న మౌత్ టు మౌత్ ప్రచారం కూడా కాంగ్రెస్‌కు బాగా కలిసి వచ్చింది. ఇన్ని అంశాలు కలిసి వచ్చిన నేపథ్యం లభించిన భారీ విజయం వైరా నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులలో విజయ దరహాసం నింపింది.

నిరాశతో కృంగి పోము..ఓట్లు వేయలేదని ప్రజలను తుప్పు పట్టం



- మద్యం, డబ్బు లేకుండా నిజాయితీగా ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరాటౌన్

ఓట్లు వేయలేదని కృంగి పోము - ప్రజలను తప్పు పట్టాలేము, మద్యం, డబ్బు లేకుండా ఓట్లు వేసి ఆదరించిన వారి నిజాయితీని తక్కువ చేయలేమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా సీపీఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో సీపీఐ(ఎం)కు ఆశించిన స్థాయిలో ఓట్లు రాకపోవడం వెనుక రెండు పార్టీల వంద కోట్ల రూపాయలు ఖర్చు ఉందని, మరోవైపు ప్రభుత్వంపైన పేద ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అతి తక్కువ సమయంలో వైరా నియోజకవర్గంలో 252 పోలింగ్ కేంద్రాల పరిధిలో సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం ప్రచారం నిర్వహించామని తెలిపారు. ప్రధాన పార్టీలు పంపిణీ చేసే డబ్బు దాటి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసే చైతన్యం ప్రజల్లో వ్యాప్తి చేయడంలో లోపం ఉందని, మరింత పట్టుదలతో ప్రజ సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, బాజోజు రమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా..

- ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

గత నెల 30 న జరిగిన ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు, నా విజయాన్ని కాంక్షిస్తూ అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం, సీపీఐ కార్యకర్తలకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు అని ఖమ్మం శాసనసభ్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఒక



ప్రకటనలో తెలిపారు. నా నలభై ఏండ్ల రాజకీయ జీవితంలో అభివృద్ధిని ఒక యజ్ఞంలా చేసి ఖమ్మం జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేశానని, ఆ అభివృద్ధికి కొనసాగింపుగా, నా మీద నమ్మకంతో ఖమ్మం నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో నన్ను అక్కున చేర్చుకుని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, ఆ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధితో కూడిన ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన, సుందరమైన ఖమ్మం కోసం అందరితో కలిసి కట్టుగా పని చేసి రానున్న రోజుల్లో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రజలందరి సహాయ సహకారాలతో ముందుకు వెళతానని మాట ఇస్తున్నానని పేర్కొన్నారు.ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చిన ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు సర్వదా రుణపడి ఉంటాను, మీ సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఇలాగే కొనసాగాలని కోరారు.

ఓడినా, గెలిచినా ప్రజల మధ్యనే ఉంటాను



- ఓటమికి నైతిక బాధ్యత నాదే
- కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు
- గెలిచిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు శుభాకాంక్షలు
- మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్

నవతెలంగాణ-వైరా

ఓడినా, గెలిచినా ప్రజల మధ్యనే ఉంటాను.. ప్రజలతోనే తిరుగుతాను, ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటానని బీఆర్ఎస్ శ్రేణులతో వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు. సోమవారం వైరాలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మదన్ లాల్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ఎవరు అధైర్యపడద్దని, ధైర్యంగా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాను నాకు తెలియచేయండి అన్నారు. శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వైరా మండలం, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, కట్టా క్రిష్ణార్జునరావు, డాక్టర్ కాపా మురళి క్రిష్ణ, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఎదునూరి శ్రీనివాసరావు మరికంటి శివ, మేదరమెట్ల శ్రీనివాసరావు, కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, రెబ్బవరం, తాటిపూడి సర్పంచులు సాదం రామారావు, భట్ట భద్రయ్య, బాణోత్ సక్కుబాయి, అప్పం సురేష్, నల్లబోలు వెంకటరెడ్డి, ఆదూరి ప్రేమ్ కుమార్, పెరుగు ప్రసాద్, దొంతేబోయన గోపి, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి, దేవ రాజు, పారుపల్లి నాగం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, జావేద్

నవతెలంగాణ-ఖమ్మం



అత్యంత మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన మీడియా మిత్రులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్‌లు ధన్యావాదాలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి పక్ష హోదాలో జిల్లా కాంగ్రెస్ తరపున ప్రజా సమస్యలపై అవినీతి అక్రమాలపై నిరంతరం పోరాడటం జరిగిందని తెలిపారు. పది ఏండ్ల కాలంలో తెలంగాణ ఆకాంక్ష నెరవెరలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కచ్చితంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవెర్చడం జరుగుతుందని తెలిపారు. గాంధీ కుటుంబం అంటేనే ఇచ్చిన మాట నిలబెట్టుకునే కుటుంబం అని తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి మరోసారి మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. భారీ మెజరిటీతో పార్టీని గెలిపించిన అందరికీ కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజ్ఞులైన తెలంగాణ ఓటర్లు నియంతత్వ ప్రభుత్వానికి నిలువెత్తు పాత్ర వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఫామ్ హౌజ్ పాలనకు వ్యతిరేకంగా ప్రజా పాలన కావాలని ప్రతి ఒక్కరూ బలంగా కోరుకోవడం జరిగిందని తెలిపారు. నేడు రాష్ట్రంలో అసలైన దీపావళి పండుగ అని అన్నారు. పార్టీ గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిధ్ హుస్సేన్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, నగర కాంగ్రెస్ నాయకులు అశోక్, కొత్తపల్లి పుష్ప, సాదే శంకర్, మహమూద్, ముజహిద్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలకు పటిష్ట భద్రత



నవతెలంగాణ-ఖమ్మం

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం జిల్లాలోని 5 నియోజకవర్గాల ఈవీఎంలను సోమవారం పటిష్ట భద్రతతో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంలను గోడౌన్‌లోకి తరలించారు. నూతన ఈవీఎం గోడౌన్‌లో నియోజకవర్గాల వారిగా భద్రపరిచారు. అనంతరం నియోజకవర్గాలకు కేటాయించిన రిజర్వ్ ఈవీఎంలను జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్ లోకి భద్రతతో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ ప్రక్రియలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గోపాల్‌రావు, ఎండి. తాజోద్దీన్, షేక్ రబ్బాని, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి శంకర్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

c m y k

కబ్జా కోరల్లో సింగరేణి స్థలాలు

- బాబుక్యాంపులో క్వార్టర్స్.. ఖాళీ స్థలం ఆక్రమణ
- యధేశ్చగా నిర్మాణాలు
- అడ్డుకున్న సింగరేణి ఎస్టేట్ అధికారులు
- ఖాళీ స్థలాల్లో సంస్థ హెచ్చరిక బోర్డులు



నిర్మాణం అడ్డుకుని బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు



కబ్జాకు గురైన ఇల్లు

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెంలో సింగరేణి సంస్థ ఖాళీ స్థలం కనిపిస్తే నాయకులు కబ్జాలు చేస్తున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం దొరకని వారు ఏకంగా సింగరేణి క్వార్టర్స్‌నే అక్రమించుకుంటున్నారు. సింగరేణ సంస్థ వంద సంవత్సరాల లీజు ముగిసిన నేపద్యంలో కొంత భాగం భూమిని సింగరేణి యాజమాన్యం ప్రభుత్వానికి అప్పగించిన నేపద్యంలో అక్రమణకు గురవుతున్నట్లు తెలుస్తుంది. దీన్ని అదునుగా భావించి కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ఎక్కడా చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే అక్రమణకు తెరతీశారని, ఏకంగా 176 జివో కింద పట్టా కూడా చేయించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. పట్ట అయిన వెంటనే అమ్మకాలు చేస్తున్నారు. ఇదే తరహాలో చుంచుపల్లి మండలంలోని బాబుక్యాంపులో చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు అనుకుని ఉన్న, ఖమ్మం ప్రధాన రహదారికి పక్కనే ఉన్న సింగరేణి క్వార్టర్‌ను ఉద్యోగి కబ్జాచేశారని యాజమాన్యానికి ఫిర్యాదు అందింది. దీంతో సింగరేణి ఎస్టేట్ విభాగాం అధికారులు కబ్జాకు గురవుతున్న ప్రాంతాన్ని సందర్శించి ఆవాక్కయ్యారు. కార్మికుడి నివాసం ఉన్న ఇంటి భాగాన్ని కుదించి, మరో నిర్మాణానికి పూనుకున్నారు. గతంలో పక్కనే నిరుపయోగంగా ఉన్న సింగరేణి సంస్థ వినియోగించిన ఇంటిని సైతం కబ్జా చేశారని, దానికి పంచాయతీ నుండి ఇంటి నెంబర్ తీసుకున్నారని ఎస్టేట్ అధికారులు గుర్తించారు. సింగరేణిలో ఉద్యోగిగా చేస్తున్న కార్మిక సంఘం నాయకుడే ఆక్రమణకు పాల్పడుతున్నాడని ఏస్టేట్ అధికారులు గుర్తించారు. ఇదే తరహాలో కూలీ లైన్ రైతు బజార్ పరిధిలో ఉన్న సింగరేణి కాళీ స్థలాలను ఆక్రమిస్తున్నారు. అధికారులు రాజకీయ పార్టీల నాయకులు అసెంబ్లీ ఎన్నికల సందడిలో ఉంటే ఇదే అదునుగా భావించిన భూ కబ్జా మాఫియా బరితెగించి సింగరేణి ఆస్తులపై ఎగబడ్డారని జిల్లా కేంద్రంలో చర్చ నియాంశంగా మారింది. ఈ నిర్మాణాలపై ఆరా తీయగా ఇది సింగరేణి స్థలమని తెలియడంతో వెంటనే ఎస్టేట్ అధికారులు స్పందించి నిర్మాణ పనులను అడ్డుకోవడం జరిగింది. వెంటనే ఈ స్థలంలో సింగరేణి ఎస్టేట్ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు.



మాగంటి సూర్యం జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో సోమవారం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత శ్రీ సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు అయిన దివంగత మాగంటి సూర్యం జ్ఞాపకార్థంగా వారి కుమారులు మాగంటి ప్రసాద్, రమేష్ బాబులు, మనుమడు మాగంటి సూర్య కలిసి వృద్ధులు, యాచకులకు భోజనంతో పాటు దుప్పట్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు, రమేష్ బాబులు మాట్లాడుతూ...లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మాగంటి సూర్యం అనేక రకాల సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ప్రధానంగా ఏజెన్సీలో ప్రతి పేద విద్యార్థికీ ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో భద్రాచలం ఏజెన్సీలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను నెలకొల్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక సాంస్కృతిక రంగాలలో మాగంటి సూర్యం అనేక రకాల సేవలు అందించారని అన్నారు. మాగంటి సూర్యం ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులుగా తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం వర్ధంతి సందర్భంగా అన్నదానంతోపాటు వృద్ధులకు దుప్పట్లు అందించడం జరుగుతుందని, అది భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.



కాంగ్రెస్ కార్యకర్తలు, మిత్రపక్షాల ఓటర్లకు కృతజ్ఞతలు


- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు

నవతెలంగాణ-పాల్వంచ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలకు కాంగ్రెస్ గెలుచు కోవడంతో పాటు మన కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు భారీ మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలకు మిత్రపక్షల కార్యకర్తలకు ఓటర్లకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ పార్టీ అభ్యర్థి అయిన కూనంనేని సాంబశివరావు గెలుపు ముఖ్య కారణమైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, రేణుక చౌదరీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, ఓబీసీ సెల్ అధ్యక్షులు కట్ట సోమయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరు సత్యనారాయణ, భక్తుల వెంకటేశ రావు, రాంబాబు, సూర్యకిరణ్, కొండలరావు, శాంతి వర్ధన్, వి.రాంబాబు, విజయ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్చరీ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్

- జాతీయ స్థాయికి ఎంపిక



నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ మండలం కిన్నెరసాని క్రీడా పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గొప్ప హర్ష కమల్ మహబూబాద్ జిల్లా తొర్రూరులో జరిగిన ఎస్జిఎఫ్ఐ అండర్ 17 ఆర్చరీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. గతంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ నెల 17,18,19 తేదీల్లో జరుగు జాతీయ స్థాయి ఎస్జీఎఫ్ఐ పాల్గొనుటకు గుజరాత్ రాష్ట్రం నోయిడాకు బయలుదేరుతున్నాడు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.చందు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీని అభినందించారు.



తుఫాన్‌తో రైతులు ఆగమాగం

వరి, పత్తి రైతులకు తీరని నష్టం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ప్రతి సంవత్సరం రైతులు కష్టపడి సాగు చేస్తున్నప్పటికీ పంట చేలు చేతికి అందుతున్న సమయంలో మాయదారి విపత్తుల రూపంలో ప్రతి ఏడు తీవ్రంగానే నష్ట పోతున్నారు. పంట నష్టం అంటూ పాలకులు అంచనాలు వేస్తున్నప్పటికీ అధికారుల అంచనాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. దీంతో దేశానికి పట్టెడు అన్నం పెట్టే రైతు పరిస్థితి ధీనంగా మారిందనే చెప్పవచ్చు.

బంగాళఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండల రైతులు అగమాగం అవుతున్నారు. నేడు, రేపు రెండు రోజుల పాటు అతి నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలపడంతో వరి, పత్తి సాగు చేసిన రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలకు మండల రైతులు అదునుగా వరి నాట్లు వేయడంతో పాటు ఎక్కువ మొత్తం పత్తి పంట వేశారు. వరి చేలు పొట్ట దశతో పాటు పత్తి చేలు పూత కాత కాస్తున్న సమయంలో వర్షాలు మొఖం చాటేశాయి. దీంతో రైతులు పంట చేలకు సాగు నీరు అందించేందుకు నానా ఇబ్బందులు పడ్డారు.

రైతులను వెంటాడుతున్న తుఫాన్

మండల రైతులను ఈ ఏడాది తుపాన్ వెంటాడుతుందనే చెప్పవచ్చు. గత పది రోజుల క్రితం తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం కురవడంతో వరి చేలు చాలా చోట్ల నేల వాలాయి. తీయడానికి సిద్దంగా ఉన్న పత్తి తడిసి ముద్దయి నల్లబారి పోయింది. వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న సమయంలో మరోసారి తుఫాన్ కమ్మేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ పక్క రైతులు కోత యంత్రాల సహాయంతో కోతలు కోస్తూ ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు.

తుఫాన్ ప్రభావంతో మబ్బులు కమ్ముకోవడంతో కల్లాలలో ఆరబోసిన ధాన్యాన్ని రాశులు పోసి వాటికి బరకాలు కప్పి దాన్యం తడవకుండా కాపాడుకోవడం కోసం మండల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

రైతులకు తీరని నష్టం

తుఫాన్ ప్రభావం వలన వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్ట పోయారనే చెప్పవచ్చు. ఈ ఏడాది రైతులు అదునుగా ఎక్కువ మొత్తంలో పత్తి సాగు చేసినప్పటికీ దిగుబడి లేక పెట్టిన పెట్టుబడి వచ్చే దారి లేదని ఆందోళన చెందుతున్నారు. మూలిగే నక్క మీద టెంకాయ పడ్డట్లు తుఫాన్ రూపంలో కురుస్తున్న వర్షాలకు మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఏది ఎమైనా తుఫాన్ ప్రభావంతో వరి పత్తి రైతులు తీవ్రంగా నష్ట పోయారనే చెప్పవచ్చు.

ఆవాసాల మధ్య ఉన్న మద్యం షాపులు తొలగించాలి

నవతెలంగాణ-దమ్మపేట

దమ్మపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర్లో గత అనేక సంవత్సరాలుగా మద్యం షాపులు నిర్వహిస్తున్నారని, ఈ బ్రాందీ షాపుల నిర్వహణ వల్ల ఆయా చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు సోమవారం ఎక్సైజ్ సీఐతో పాటు ఎక్సైజ్ సూపర్డెంట్, తహసీల్దార్‌కు ఆవాసాల మధ్య మద్యం షాపును తక్షణమే తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు సంతకాలు సేకరణ చేపట్టి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ప్రతిరోజు మద్యం సేవించిన మందుబాబులు ఆగడాలు శృతిమిస్తున్నాయని, రోజు ఏదో గొడవ చేస్తూ ఆ ప్రాంత ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ప్రజలు పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదులు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారంటూ తెలిపారు. ఈ సంతకాలతో పాటు మద్యం షాపు జనా వాసాల మధ్య ఉండటం వలన తాగుబోతుల వీరంగాన్ని ప్రజలకు కలిగే ఇబ్బందులను అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నట్లు లిఖిత పూరకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంతకాల సేకరణలో గట్ల సర్వేశ్వరరావు, చెవ్వ వెంకట్, ఎస్కే లాల్, గొల్లపల్లి రామకోటేశ్వరరావు నాయుడు, శ్రీను, నాగరాజు, పోలరాజు, తదితరులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోతే తీవ్రమైన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



గాలి దుమారానికి కూలిన రేకుల ఇల్లు

నవతెలంగాణ-చంద్రుగొండ

అనూహ్యాంగా వచ్చిన గాలి దుమారానికి రేకుల ఇల్లు కుప్పకూలిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు వివరాల ప్రకారం బాలికుంట గ్రామానికి చెందిన గోగుల తిమ్మయ్య వ్యవసాయ కూలిగా జీవనోపాధి పొందుతూ స్థానికంగా రేకుల షెడ్డు నిర్మించుకొని నివాసం ఉంటు న్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వచ్చిన గాలిదుమారానికి రేకుల షెడ్డు కుప్ప కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రెక్కడితే గాని డొక్కాడని తనకు నిలువ నీడను కోల్పోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంట్లోనే నిత్యావసర సామాన్లు పూర్తిగా ధ్వంసం అవ్వడంతో సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం వాటిలిందని, అధికారులు స్పందించాలని వేడుకుంటున్నాడు.

రోజు కూలి రూ.250

- 35 కిలోమీటర్ల ప్రయాణం
- మణుగూరు మున్సిపాలిటీ పేదల బతుకులు దుస్థితి
- గ్రామపంచాయతీలు ఏర్పాటుచేసి ఉపాధి హామీ కల్పించాలి



నవతెలంగాణ-మణుగూరు

స్వంత ప్రయాణ ఖర్చులతో 35 కిలోమీటర్లు ప్రయాణం చేసి రూ.250 కూలికి మణుగూరు మున్సిపాలిటీ పేదలు వెళ్తున్నారు. మణుగూరు నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్‌కి వెళ్లే రహదారిలో కూలికి వెళ్తూ మృత్యువాత గురైన వారు ఉన్నారు. అంగ వైకల్యానికి గురై దీన స్థితిలో బతుకుతున్న వారూ ఉన్నారు. వీరంతా మణుగూరు పారిశ్రామిక ప్రాంతంలో ఉపాధి లభించక భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా, మణుగూరు పరిసర మండలాలకు జీవన ఉపాధిని వెతుక్కుంటూ మణుగూరు మున్సిపాలిటీ పేద ప్రజలు వలస వెళుతున్నారు. మణుగూరు మున్సిపాలిటీ రద్దుచేసి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఉపాధి హామీ పనులు ప్రవేశపెట్టి ఉపాధి కల్పించాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు వరకు పని చేయాల్సి ఉంటుంది. రోజుకు సుమారు 50 వాహనాల్లో దూర ప్రాంతాలకు జీవనోపాధి కోసం వెళ్తున్నారు. చిన్నచిన్న వాహనాల్లో ఒక్కొక్కదానిలో 50 మంది ప్రయాణిస్తున్నారు. ఎప్పుడు ఏ రూపంలో ప్రమాదం వస్తుందని భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపాలిటీలో 20 వార్డులలో సుమారు 35 వేల జనాభా ఉన్నారు. వీరిలో అధిక శాతం ఎస్సి, ఎస్టి, బీసీ పేదల అధికంగా ఉన్నారు. సింగరేణి భూ నిర్వాస్తులు ఉన్నారు మున్సిపాలిటీలో గ్రామాలు పాత మణుగూరు, విఠల్ రావు నగర్, రాజుపేట, బాపనకుంట, మంగలి కట్టు, శివలింగాపురం, శేషగిరి నగర్, బండారి గూడెం, సుందరయ్య నగర్, ఆదర్శనగర్, భగత్ సింగ్ నగర్, లెనిన్ నగర్, గాంధీనగర్, బాలాజీ నగర్, చాపల మార్కెట్ ఏరియా ప్రాంతాల నుండి సుమారు 6000 కూలీలు రోజు కూలి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. మున్సిపాలిటీ కారణంగా ఉపాధి హామీ పథకం అమలు కావడం లేదు. దీనివలన ప్రజలకు ఇంటి పన్ను, చెత్త పన్ను, మంచినీటి పన్నులను అధిక వసూలు చేస్తున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉపాధి లేక బతకలేని పరిస్థితిలో ఉన్న పేద ప్రజలకు పన్నులు భారంగా తయారయ్యాయి. పన్నులు కట్టలేని ప్రజలు ఉన్నారని వెంటనే మున్సిపాలిటీ అందజేసి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని చేపట్టాలని ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.



నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో వుంటా

- డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల

నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికీ 24 గంటలూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని వైస్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలను కొత్వాల కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారంటీలతో రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జగన్నాధపురం సర్పంచ్ బానోత్ అనిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ జెడ్పీటీసీ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, బాదార్ల జోషి, వీసంశెట్టి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, అజ్మీరా రమేష్, మంగయ్య, బానోత్ బాలాజీ, దారా చిరంజీవి, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

నవతెలంగాణ-పినపాక



తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాదం అన్నారు. పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో ఆయన సోమవారం మాట్లాడుతూ గడచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెవరకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారని కొనియాడారు. కార్యకర్తల కష్టం, శ్రమ వృథా కాలేదని చెప్పారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో, పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్త పాత్ర మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మథర్ సాహెబ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పాయం గెలుపునకు కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు

నవతెలంగాణ-గుండాల

సీపీఐ, టీడీపీ, టీజేయస్ మిత్ర పక్షాలు బలపరిచిన పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకు కృషి చేసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరు పేరునా మండల కమిటీ తరుపున గుండాల కాంగ్రెస్, టీడీపీ, టీజేయస్, సీపీఐ పార్టీల మండల నాయకులు కొడెం ముత్యమాచారి, ఎస్కే ఖదీర్, ఇల్లందుల నర్సింహులు గొల్లపల్లి రమేష్, వాగబోయిన రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎందరో అమర వీరులు కలలు కన్న తెలంగాణా ఏర్పాటు ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో రావడానికి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండి మిత్ర పక్షాలు సైతం గెలుపులో పాలుపంచుకోడం హర్షణీయమన్నారు. బంగారు తెలంగాణ అనేది తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోనియమ్మ వల్లే సాధ్యమని మద్దతుగా నిలిచామని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు గురి కాకుండా పాయం గెలుపుకే ప్రయత్నించామని తెలిపారు. అందరం పినపాక నియోజకవర్గం అభివృద్ధి కోరుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల మండల నాయకులు పొంబోయిన ముత్యమాచారి, ఈసం పాపారావు, దార అశోక్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, సర్పంచ్ అజ్మీరా మోహన్, వాంకుడోత్ రమేష్, ఊకే బుచ్చయ్య, గడ్డం శ్రీను, ఊకే సమ్మయ్య, షేక్ షాహేద్, భద్రం, షేక్ వాజీద్, షేక్ ఇస్రార్, పల్లపు రాజేష్, బి.చంద్రశేఖర్, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఘంటసాల జయంతి వేడుకలు

నవతెలంగాణ భద్రాచలం రూరల్

స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతి సందర్భంగా స్వర నీరాజనం పద్మశ్రీ ఘంటసాల జయంతి సందర్భగా స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నందు భద్రాద్రి స్వర సంగమం అధ్వర్యంలో ఘంటసాల చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఘంటసాల గానం చేసిన పాటలను వారి గొప్పతనాన్ని వక్తలు కొనియాడారు. అదేవిధంగా స్థానిక గాయకులు, గాయనీమనులు ఘంటసాల గానం చేసిన పాటలు పాడారు. ఈ కార్యక్రమానికి లయన్ సిద్ధులు విశ్రాంత ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథులుగా లయన్ డా.గోళ్ల భూపతి రావు, డా.విజయా రావు, మాల్యశ్రీ, భూషణ్ రావు, దుర్గ చారీ హాజరయ్యారు. రఫీ వాణి, విజయలక్ష్మి, రవికుమారి, రామరాజు, రమేష్, అశోక్, రామచందర్ రావు, శేఖర్, విశ్రాంతి ఉద్యోగులు గాయని గాయకులు హాజరయ్యారు. ఈ కార్ర్యమానికి కన్వీనర్‌గా ప్రముఖ గాయకులు స్వర సంఘమం అధ్యక్షులు శ్రీ వెంకటాచలం నిర్వహించారు.



రావికంపాడులో విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-చంద్రుగొండ

మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా మండల నాయకులు ముత్యాలమ్మ గుడిలో 101 కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం విజయోత్సవ ర్యాలీలో పాల్గొని సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జ నాయక్, సారేపల్లి శేఖర్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, చేపల మడుగు ప్రసాద్, కుక్కల ముత్యాలరావు, సతీష్, శ్రీరామ్, కిషన్, కుక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తీర్పుతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపు

నవతెలంగాణ-టేకులపల్లి



రాష్ట్ర ప్రజల తీర్పుతోనే రాష్ట్ర వ్యాప్తంగా 65 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య దేవానాయక్ సోమవారం అన్నారు. టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు నియోజకవర్గంలోని ప్రజలు కోరం కనకయ్యను ఆదరించి, కని, విని ఎరుగని రీతిలో అత్యంత 57 వేల 129 మెజార్టీతో గెలిపించారన్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి గొప్పదన్నారు. అధిష్ఠానం మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలలో దూసుకుపోయిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయి, కాంగ్రెస్ పార్టీని ఆదరించారన్నారు. ఆరు పథకాలు బడుగు బలహీన వర్గాలకు అతీతంగా ఉన్నాయని, ఆ పథకాలు ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కృషివల్నే భారీ మెజార్టీ రావడం జరిగిందని, త్వరలోనే పథకాలు అందరికీ దరిచేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత, ఉప సర్పంచ్ కట్టుకో జోల సురేష్, మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, బానోత్ బద్రు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య వెంకటేష్, నాయకులు ఇది గణేష్, మధు రెడ్డి, మూడు సంజయ్, నర్సింగ్ లక్ష్మయ్య, రసమల్ల నర్సయ్య, నర్సింగ్ సుదీప్, బద్రు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరఫున అధ్యక్షులు పేరునాకి నవీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్‌లు మాట్లాడారు. న్యాయం వైపే ప్రజలు ఉన్నారని అన్నారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. పాయం వెంకటేశ్వర్లుని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అందులో మణుగూరు మండలంలో వున్న 66, బూత్‌లో వున్న ప్రజలు అత్యధికంగా 12,000 అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు మండల కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటుంది అన్నారు. మండల ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, సిపిఐ, టీడీపీ, టీజెస్, వైఎస్ఆర్ టీపీ పార్టీ అభిమానులకు, వ్యాపార వేత్తలకు, ప్రజా సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, సింగారం ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, సీనియర్ నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు రాజు, ఆవుల సర్వేశ్వరరావు, లక్ష్మణ్, ఐఎన్‌టియుసి వెంకటరత్నం, ఉపసర్పంచ్లు వెంకట్రావు గౌడ్, కనకయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, రామ్ రెడ్డి, బల్లెం సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | డిసెంబర్ 05-2023 | www.navatelangana.com



వికలాంగులకు చేయూత మన సామాజిక బాధ్యత

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

నవతెలంగాణ-మణుగూరు

వికలాంగులకు చేయూత మనందరి బాధ్యత అని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం సింగరేణి కాలరీస్ అధ్వర్యంలో పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం ఆవరణలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సక్రమంగా వున్న మనుషులకు తీసిపోని విధంగా విధిరాత వల్ల అంగవైకల్యంతో పుట్టిన వికలాంగులు ఆత్మవిశ్వాసంతో అంగవైకల్యాన్ని జయిస్తూ వివిధ రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అలాంటి వారికి చేయూతనందించడం మనందరి సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలవాలి అన్నారు. అందుకే సిఎస్ఆర్ నిధులతో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్న సింగరేణి యాజమాన్యం స్థానికి శ్రీ సత్యసాయి దివ్యాంగుల పాటశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడంతో పాటు ఆ పాటశాల ఉపాధ్యాయులకు ప్రతి నెల సంస్థ ద్వారా గౌరవ వేతనాలు అందించడం జరుగుతుంది. అంతే కాక ప్రతి సంవత్సరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తు స్థానిక దివ్యాంగులను ప్రోత్సహించేందుకుగాను వారికి క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించి వారికి జ్ఞాపికలు కూడా ఇవ్వడం ద్వారా వారిలో నూతనోత్సాహం, ఆత్మ విశ్వాసం పెంచడం జరుగుతుంది అన్నారు. అనంతరం సభాధ్యక్షులు డిజిఎం (పర్సనల్) ఎస్.రమేశ్ మాట్లాడారు. దివ్యాంగుల సౌలభ్యాన్ని బట్టి నిర్వహించిన దివ్యాంగుల క్రీడాపోటీలలో సంతోష్ నగర్ శ్రీ సత్యా సాయి దివ్యాంగుల పాఠశాల, సింగరేణి పాఠశాల, స్థానిక దివ్యాంగులు క్రీడల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనటంతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దివ్యాంగులతో పాటు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్, ఇతర అధికారులు సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగు శ్రీనివాస్, రామేశ్వర రావు, ఎండి మదార్ సాహెబ్, స్పోర్ట్స్ జాన్ వెస్లీ, షాకిర బేగం, సేవ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల పక్షాన పోరాడే ఏఐటీయూసీని గెలిపించండి

నవతెలంగాణ-మణుగూరు

కార్మికుల పక్షాన అహర్నిశలు పోరాడే ఏఐటీయూసీని గెలిపించాలని బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని డిప్యూటీ ఆర్.ఎల్.సీ వద్ద సింగరేణి యూనియన్ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం కార్మికులను కలుపుకొని అనేక పోరాటాలు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం మొండిగా వ్యవహరించడం వలన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల పక్షాన యూనియన్ కోర్టును ఆశ్రయించవలసి వచ్చిందని అన్నారు. కోర్టు మూడు నెలల్లో యూనియన్ ఎన్నికలు నిర్వహించవలసిందిగా స్పష్టమైన తీర్పు ఇచ్చిన సందర్భంలో యాజమాన్యం అన్ని యూనియన్లను పిలిచి ఎన్నికలకు సంసిద్ధం అని తెలిపి ప్రొడక్షన్ సాకు చూపి కోర్టు ద్వారా వాయిదా కోరింది. జూన్ నెలలో కోర్టు తీర్పు ఇవ్వగా ఆగస్ట్, సెప్టెంబర్లలో ఎన్నికలు నిర్వహిస్తామని వాయిదా కోరింది. కోర్టు అక్టోబర్ 28వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని సూచించినా అసెంబ్లీ ఎన్నికలు సాకుగా చూపించి మళ్లీ వాయిదా కోరింది. దీంతో రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 27వ తేదీన సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని తీర్పునిచ్చిందని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడం వలన కార్మికుల సమస్యలు పేరుకుపోయాయని పరిష్కారం కావడం లేదని అన్నారు. కావున సింగరేణి కార్మికులు గుర్తింపు సంఘం ఎన్నికలలో సంస్థ పరిరక్షణ కార్మికుల హక్కుల రక్షణ కోసం అహర్నిశలు పోరాడే ఏఐటీయూసీ యూనియన్‌ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, సురేందర్, పిట్ సెక్రటరీలు కోడి రెక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ టెంపుల్‌లో ప్రత్యేక పూజ చేసిన కొత్వాల

నవతెలంగాణ-కొత్తగూడెం

తెంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని గణేష్ టెంపుల్‌లో సోమవారం డీసీఎంఎస్ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బపరిచిన అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడం పట్ల కొత్వాల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, పిటేటి నరేష్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



పాయం గెలుపునకు కృషి చేసిన ప్రజలు అభినందనీయులు

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకు కృషి చేసిన ప్రజలు, కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ, టీజేయస్ నాయకులు, కార్యకర్తలు అందరూ అభినందనీయులని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని మిత్ర పక్షాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం రాష్ట్ర ప్రజలు నేడు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి తీర్చుకున్నారని తెలిపారు. ఈ పినపాక అసెంబ్లీ ఎన్నికల్లో మిత్ర పక్షాల నాయకుల కృషి, సహకారం ఎనలేనిదని కొనియాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సైతం ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీలను నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు నాయకులు ప్రస్తుతం ఎన్నికల ఫలితాల దృష్ట్యా స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని, అటువంటి వారికి తగిన బుద్ధి చెబుతామని, అటువంటి వారి వల్ల పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువ ఉందని, అది ఈ ఎన్నికలు నిరుపించాయని ఘాటుగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, మిత్ర పక్షాల నాయకులు పడిగ సమ్మయ్య, నరెడ్ల వెంకన్న, మొహమ్మద్ అతహార్, కరకపల్లి సుధాకర్, రేసు ఎల్లయ్య, తులం ముత్తిలింగం, సయ్యద్ సాబీర్, నరెడ్ల రాంబాబు, నులకతాటి శ్రీనువాస్, సిరినోముల శ్రీనివాస్, గుంతోజు సదానందం, పోకల శ్రీను, గొగ్గెల భాస్కర్, షబ్బీర్, చిట్టి, ఢీకొండ మల్లేష్, రాము, నర్సింహారావు, నారాయణ, శేఖర్, రామనర్సయ్య, ఈ.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ప్రజా ప్రతినిధులకు సముచిత స్థానం కల్పించాలి

- ఆదివాసీ సేన

నవతెలంగాణ-మణుగూరు

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో త్వరలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వంలో పినపాక నుండి గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లుకు, ములుగు నుండి గెలుపొందిన సీతక్కకూ మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ఆదివాసీ సేన మండల అధ్యక్షులు సోడే రవి కుమార్ దోర అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రానున్న ప్రభుత్వం పరిపాలన కాలంలో ఆదివాసీల మనుగడ కోసం సముచిత నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, గత ప్రభుత్వము హయాంలో కొత్త కులాలను కలుపుతూ తీసుకున్న నిర్ణయంనూ రద్దు పరుస్తూ చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయడం, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలకు ప్రత్యేక నియామక చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులు గనేబోయిన ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి కోడి నాగరాజు, పూనెం నాగరాజు, నాగేశ్వరావు, బండారి కృష్ణ శ్రీను, జోగ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

దొరల కుటుంబ పాలన నుండి తెలంగాణకు విముక్తి

నవతెలంగాణ-మణుగూరు



దొరల కుటుంబ పాలన నుండి తెలంగాణకు 2023 ఎన్నికల ద్వారా విముక్తి లభించిందని ఈ విజయం ప్రజా విజయమని హెచ్ఎంఎస్ మణుగూరు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ కోడిపల్లి శ్రీలత అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఇచ్చిన బహుమతి అన్నారు. అలాగే తెలంగాణ అమరవీరులకు అంకితం అన్నారు. అలాగే పినపాక నియోజకవర్గం శాసన సభ గెలపొందిన పాయం వెంకటేశ్వర్లుకి హెచ్ఎంఎస్ మణుగూరు బ్రాంచ్ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజారఖాన్, బ్రాంచ్ సెక్రటరీ బొల్లా కుమారస్వామి, చీఫ్ ఆర్గానేజ్ సెక్రటరీ రాములు, పీకే ఓసి పిట్ కార్యదర్శి రకీబ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ సంబరాలు

నవతెలంగాణ-పినపాక

రాష్ట్రంలో మార్పు కోసం జరిగిన ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం చారిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి అన్నారు. పినపాక ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెసకు పూర్తి మెజారిటీ రావడంతో కాంగ్రెస్ శేణుల సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ పినపాక మండల వ్యాప్తంగా బాణాసంచా కాలుస్తూ, బైక్ ర్యాలీ నిర్వహిస్తూ రంగులు పూసుకుంటూ యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేరింతలు కొట్టారు. పొంగురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పాటలకు నృత్యాలు చేశారు. స్వీట్లు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. జై కాంగ్రెస్ నినాదాలతో గ్రామాలు మారు మోగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-అశ్వారావుపేట

మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టులో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (మహిళ)లో అతిథి అధ్యాపకుల నియామకానికి గురుకుల సెక్రటరీ నవీన్ నికోలస్ ఆదేశాలు మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.రోజా సోమవారం తెలిపారు. ఖాళీల వివరాలు పొలిటికల్ సైన్స్ ఒకటి, కంప్యూటర్ సైన్స్ రెండు, ఈ పోస్టుల కోసం పీజీ నెట్/సెట్/పిహెచ్.డీ అర్హత కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 5 నుంచి 10వ, తేదీ సాయంత్రం 4 గంటల వరకు తమ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. డిసెంబర్ 13న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే డెమోకు హాజరు కాగలరని కోరారు. ఇతర సమాచారం కోసం ఫోన్ నెంబర్ 9381331472 సంప్రదించగలని తెలిపారు.

సమిష్టి కృషితోనే నాలుగు స్థానాలు కైవసం

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా

నవతెలంగాణ-కొత్తగూడెం

కాంగ్రెస్, సిపిఐ, సీపీఐ(ఎం), టిడిపి, టిజెఎస్ పక్షాల సమిష్టి కృషితోనే జిల్లాలోని 5 స్థానాల్లో నాలుగు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా తెలిపారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేకపాలన పాలన సాగించిందని, గులాబీ పాలనతో విసిగి పోయిన ప్రజలు కాంగ్రెస్, సిపిఐ మిత్రపక్షాలను ఆదరించారని, వారి ఆకాంక్షలను అనుగుణంగా సేవలందిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, ఇతర మేనిఫెస్టో హామీలు అర్హులైన పేదలకు అందేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలనా సాగించే వారిని తిరస్కరిస్తారని ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు సిపిఐ అందించిన సేవలకు ఫలితం లభించిందని, రెట్టింపు ఉత్సహంతో మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థుల గెలుపుకు సహకరించిన మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలకు, మిత్రపక్షాలను ఆదరించిన ప్రజలకు సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

ఘన విజయం అందించిన ఉద్యమకారులకు, ప్రజలకు అభినందనలు



- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మెన్ డాక్టర్ కేవీ. కృష్ణారావు

నవతెలంగాణ-ఖమ్మం

ఘన విజయం అందించిన రాష్ట్ర ఉద్యమకారులుకు, రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మెన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు తెలిపారు. సోమవారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కేవీ. కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణ అమరవీరుల ఆత్మ ఘోషించే విధంగా ప్రజావ్యతిరేక విధానాలు అవలంభించి ఆనాటి ఖాశిం రజ్వీని తలపించిన దుర్మార్గుడు కేసిఆర్‌కి చెంప చెల్లుమెనెలా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారులకు, ఖమ్మం జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు. రేపు రాబోయే కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజారంజకంగా పాలన కొనసాగించాలని, ఆనాడు ప్రాంతేతరులు ద్రోహము చెస్తే ఊరి పొలిమేర దాటించిన ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని, ఈ నాడు ప్రాంతం వాడే ద్రోహము చెస్తే పాతాళ లోకానికి పాతర పెట్టిన ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను తుచతప్పకుండా అమలుచేయాలని కోరారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా కన్వీనర్ బచ్చల పద్మాచారి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు పెళ్లూరి విజయ్ కుమార్, భూక్య రాంబాబునాయక్, ఆమరణ శ్రీనివాస్, బాసటి హనుమంతరావు, వీరన్న, భూక్యా శ్రీనివాస్‌నాయక్, నేలవెల్లి వెంకటేశ్వరరావు, కామా ప్రభాకర్, బెల్లంకొండ నాగేశ్వరరావు, గడ్డం వెంకట్రామయ్య, సంకా రాంబాబు, లక్ష్మణ్, ప్రణయ్, గోపి, సాయి, తలారి సునీల్ బంటి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఉద్యోగుల ఘర్షణ

- రెండుగా చీలిన వైనం
- టీఎన్జీవోస్ కార్యాలయానికి తాళం

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లా టీఎన్జీవోస్ సంఘం రెండుగా చీలింది. ఖమ్మ విడిఓస్ కాలనీ లోని ఎమ్మెల్యే అధికారిక నివాసం పక్కన టీఎన్జీవోస్ సంఘం భవనం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ మార్పుతో గతంలోని టీఎన్జీవోస్ సంఘం ప్రతినిధులు గుంటుపల్లి శ్రీను ఆధ్వర్యంలో నాయకులు భవనం వద్దకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హాసన్ ఆధ్వర్యంలో ఆయన వర్గీయులు భవనం వద్దకు చేరుకున్నారు. ఈ భవనంపై తమదే పెత్తనం అంటూ రెండు వర్గాలు వాదులాడుకున్నాయి. ఒక దశలో రెండు వర్గాలు కలబడ్డారు. కర్రలతో కొట్టుకునేందుకు సిద్ధమయ్యారు. చుట్టుపక్కల వారు వారించడంతో వారు ఆగారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు ఇతర నాయకులు మాట్లాడుతూ తమదే అసలు కమిటీ అని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్నది తాత్కాలిక కమిటీ అని వారికి ఎటువంటి కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీ అనుమతి లేదన్నారు. ఉమ్మడి ఖమ్మం ఉద్యోగుల సంఘం కీలక నేత ఏలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంతో పాటు రాష్ట్ర సాధన కోసం, ఉద్యోగుల సమస్యల కోసం పోరాడిన చరిత్ర తమదన్నారు. బీఆర్ఎస్ పాలకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రోద్బలంతో ఉద్యోగులతో పాటు పాత కమిటీ ప్రతినిధులను బెదిరించడంతో పాటు అక్రమంగా బదిలీ చేశారని ఆరోపించారు. ఉద్యోగులు సంఘం నాయకులు అందరు సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ సంఘాలను భ్రష్టు పట్టించారని ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ అడ్ హక్ కమిటీ తర్వాత అందరూ ఆమోదంతో జిల్లా ఇతర కమిటీలను నడిపిస్తున్నామన్నారు. ఏలూరు శ్రీనివాసరావు కక్ష పూర్తింగానే తమ సంఘంపై ఆరోపణలు చేస్తూ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగులు ఏ పార్టీకి, ప్రభుత్వానికి అనుకూలంగా పని చేయవద్దని సూచించారు. రెండు ఏళ్ల నుంచి మాట్లాడకుండా ఇప్పుడు వివాదాలు సృష్టించడం ఏంటని ప్రశ్నించారు. వచ్చే ఏడాది డిసెంబర్ 24 వరకు తమ కమిటీకి గడవు ఉందన్నారు. టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్, ఆఫీస్ భవనం ఆక్రమించేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.



భవనానికి తాళం

ఉద్యోగ సంఘాల చీలిక నేపథ్యంలో సంఘ భవనం వద్దకు సోమవారం రెండు వర్గాలు ఘర్షణకు దిగడంతో పోలీసులు అక్కడకి చేరుకున్నారు. మూడు, నాలుగు గంటల పాటు రెండు వర్గాలు మోహరించడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పలు మార్లు రెండు వర్గాలు వాదులాటకు దిగాయి. స్థానిక కార్పొరేటర్ భర్త మిక్కిలినేని నరేంద్ర జోక్యం చేసుకొని ఇరు వర్గాలతో మాట్లాడారు. చివరకు పోలీసుల సమక్షంలో భవనం గేటుకు తాళం వేయడంతో ప్రశాంత వాతావరణం నెలకొంది.



మనో ధైర్యంతో కష్టపడి పని చేద్దాం

పంబి సాంబశివరావు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తమ స్వార్థ రాజకీయాల కోసం కొంత మంది నాయకు లు పార్టీని వీడినా మనమంతా మనో ధైర్యంతో పార్టీ కోసం కలిసి కట్టుగా కట్టుబడి పని చేద్దామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు నాయకులకు, కార్యకర్తలకు ధైర్యాన్ని నూరి పోశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసన సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటమి కేవలం ధన ప్రవాహం వలన ఓటమి చెందమన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా నాయకులు ప్రజలకు అం దుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మస్తాన్వలి, సగుర్తి కిషోర్ బాబు, నాయకులు పుల్లారెడ్డి, దేవరకొండ రవి, తిరుపతిరావు, హుస్సేన్, బాబ్జి, శ్రీను, బాలరాజు, వెంకన్న, యాకోబు, భాస్కర్, శిరీష, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

చందర్‌రావు సన్మానించిన ముస్లిం సోదరులు

నవతెలంగాణ-కల్లూరు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాగమయి విజయం కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకి, నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు కృతజ్ఞతలు. సోమవారం ఆయన నివాసానికి ముస్లిం సోదరులు వచ్చి పసుమర్తి చందర్‌రావుని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చంద్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు జామియా, మసీదు సదర్ మహమ్మద్ హనీఫ్, మైనారిటీ జిల్లా సెక్రటరీ షేక్ బాజీ, ఎండీ.షఫీ, షేక్.ఖాలిద్, ఎండీ.మోసిన్, షేక్ యాకుబ్ అలి, షేక్. ఇబ్రహిం, షేక్ . ఉస్మాన్, షేక్. కమిలి, షేక్ . బాబు హుస్సేన్, చాన్ పాష, ఆసిఫ్, ఈసుబ్, మక్బూల్, బాజి, సిరజుద్దిన్, ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని కెమిస్ట్రీ భవన్‌లో మంగళవారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ దేవిరెడ్డి విజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎంఎఫ్.గోపీనాథ్, గాదె ఇన్నయ్య, జంజర్ల రమేష్‌లపై అక్రమంగా మోపిన ఉపా కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో అనేక మంది ఉద్యమకారులు, ప్రజా సంఘాలపైన ఉపా కేసులు నమోదు చేశారని, రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు జీవించే హక్కును, భావ ప్రకటన స్వేచ్ఛను కలిగి ఉండాల్సిన పరిస్థితులలో రోజు రోజుకు హరించిపోతున్న ఈ హక్కులను కాపాడవలసిన అవసరం ఉందని, పాలకుల తప్పిదాలను ప్రశ్నించే ప్రజాసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ఈ ఉపాచట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, తదితరులు హాజరవు తున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-వైరా



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన నాయకులు కార్యకర్తలకు పార్టీ వైరా మండలం తరపున, వైరా పట్టణం తరపున వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకూరి చలపతి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వైరాలో నిర్వహించిన టీడీపీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకూరి చలపతి మాట్లాడుతూ పార్టీ నిర్ణయాన్ని అర్థం చేసుకొని పనిచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మంచి ఆధిక్యత వచ్చేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి, ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షులు కీలారు సురేంద్ర మాట్లాడుతూ మండల పార్టీని అన్నివేళలా అందుబాటులో ఉండి సహకరించిన వైరా నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకూరి చలపతి కృషికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి రాచబంటి కృష్ణయ్య, వైరా పట్టణ అధ్యక్షులు మన్నంపల్లి ప్రదీప్, కార్యదర్శి పర్స రామకృష్ణ తెలుగుదేశం యువత అధ్యక్షులు నామ ఆనంద్ మెదరమెట్ల పూర్ణచంద్రరావు, మోత్కూరు వెంకటేశ్వరావు, మండల రైతు సంఘం నాయకులు అమర్నేని వేణుగోపాలరావు, వైరా ఎస్సీ సెల్ నాయకులు బీసీ సెల్ నాయకులు చిట్యాల పుల్లయ్య, అలాగే వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ అభిమానులు సంఘ నాయకులు మరియు ప్రసాదు నారాయణ రమేష్ శ్రీనివాసరావు సత్యం మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి



- డీఈఓ వెంకటేశ్వరాచారి

నవతెలంగాణ-అశ్వారావుపేట

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపా ధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.వెంకటేశ్వరా చారి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అశ్వారావుపేట కాంప్లెక్సు, మామిళ్లవారిగూడెం కాంప్లెక్సు సమావేశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంప్లెక్సు సమావేశాలలో ఉపాధ్యాయులు పరస్పరం చర్చించుకోవడం ద్వారా బోధనా మెళుకువలను పెంపొందించు కోవచ్చునని, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కార మార్గాలను పొందవచ్చునని కాంప్లెక్సు సమావేశాలను ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశాలలో చర్చించిన అంశాలను గురించి, పాఠశాలల్లోని విజయ గాధలను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం కావాలంటే ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ఉండాలని, మారుతున్న పరిస్థితులను అనుగుణంగా బోధన జరపాలని, డిజిటల్ పద్ధతులను అనుసరించాలని అన్నారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. టీచర్ల డైరీలును, పీరియడ్ ప్రణాళికలను పరిశీలించారు. 9, 10 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గ్రంధాలయ పిరియడ్‌ను వినియోగించుకోవాలని అన్నారు. ఫేషిల్ రికగ్నిషన్ యాప్‌పై ఎంఈఓ నాగరాజ శేఖర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రత్యేక అవసరాల విద్యార్థినికి వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి, అమృతలూరి నాగరాజ శేఖర్, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు పి.హరిత, మండల నోడల్ అధికారి యం.ప్రసాధరావు, తొలిమెట్టు ఆర్.పి కట్టా మధు, సిఆర్‌పిలు ప్రభాకరాచార్యులు, హనుమంతు, నాగేశ్వరరావు, రామారావు, ఐఈఆర్ పీ.రామారావు, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ పాఠశాలను సందర్శించిన డీఈవో

ములకలపల్లి : మండల పరిధిలోని జగన్నాధపురం కాంప్లెక్స్ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరవారి సోమవారం సందర్శించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చదువుపై దృష్టిసారించి అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో నాగరాజశేఖర్, ములకలపల్లి నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటనరసమ్మ పాల్గొన్నారు.